తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

సంపుటి: 1 సంచిక: 124 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ గురువారం 28 -11-2024 వెల: 5/రూ -






## గవర్నర్‌ను కలిసిన షర్మిల..

విజయవాడ: అదానీ చాలా రాష్ట్రాల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. భారత దేశంలో అతని అవినీతిని పట్టుకోలేక పోయారని చెప్పారు. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ఆయన ఆధీనంలో ఉన్నాయని విమర్శలు చేశారు. అమెరికా దర్యాప్తు సంస్థలు

## లగచర్లలోనూ లెంపలేసుకోండి

రైతుల నుంచి భూసేకరణను నిలిపివేయండి

దిలావర్‌పూర్ తరహాలో లగచర్లలో దిగిరావాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



2లో

హైదరాబాద్,: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ లో రైతుల దెబ్బకు దిగివచ్చిన సీఎం రేవంత్ లగచర్ల విషయంలోనూ లెంపలేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్లలో అల్లుడు, అదానీ కోసం ఇండస్ట్రియల్ కా రిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలు వెనకి తీసుకోవాలని స్పష్టంచేశారు. అమాయక గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాకునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించి, ఆయా ప్రాంతాల్లో శాంతి ని నెలకొల్పాలని ఆయన ఎక్స్ వేదికగా సూచించారు.

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవిస్?

పట్టు సడలించి డిప్యూటీ సీఎం పదవికి పరిమితం కానున్న ఏక్‌నాథ్ షిండే

షిండేతో పాటు మరో డిప్యూటీగా అజిత్ పవార్ !

ప్రధాని మోదీ, అమిత్ షాల నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్న షిండే

తుది అంకానికి చేరిన 'మహా' హైడ్రామా

కేబినెట్ కూర్పుపై నేడు ఢిల్లీలో అమిత్ షాతో షిండే, ఫడ్నవిస్, అజిత్ భేటీ



ముంబై/థానే: ఎవరికీ మెజారిటీరాని, హంగ్ సందర్భాల్లో కనిపించేంత ఉత్కంఠను కొనసాగించిన

## బీఆర్ఎస్ నేతల చేతుల్లో అసైన్డ్



ధరణిని అడ్డుపెట్టుకొని వేలాది ఎకరాలు ఆక్రమణ

కాంగ్రెస్ పాలనలో పేదలకు 26 లక్షల ఎకరాలు పంపిణీ

ప్రస్తుతం వాటి పరిస్థితిపై లెక్కలు తీస్తున్నాం

అన్యాక్రాంతమైనట్లు తేలితే తిరిగి పేదలకు పంచుతాం

కులగణన కొందరికి ఇబ్బంది.. అందుకే వ్యతిరేకిస్తున్నారు

మీడియా చిట్‌చాట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాల అసైన్డ్ భూములను ఆక్రమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు 26 లక్షల ఎకరాల భూములు పంచాయని, ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన తర్వాత.. వాటి పరిస్థితి ఏమిటో ఆరా తీస్తున్నట్లు చెప్పారు. అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనట్లు తేలితే, వాటిని తిరిగి అర్హులైన పేదలకు పంచుతామని వెల్లడించారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో

2లో




# అభివృద్ధి హారం

## ప్రపంచ స్థాయి మారిటైమ్ రాష్ట్రంగా ఏపీ... సుస్థిర అభివృద్ధి సాధన లక్ష్యంగా ప్రణాళికలు

2029 నాటికి జీఎసడీపీలో 15 శాతం వృద్ధి

సముద్ర తీరం ఆధారంగా సమగ్రాభివృద్ధికి చర్యలు

తీరంలో పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటక అభివృద్ధి

పోర్టుల ద్వారా సరుకు రవాణాకు అపార అవకాశాలు

రాష్ట్ర మారిటైమ్ పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష

వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చ.. ఆమోదం

తవ్వకం చార్జీలే తీసుకోవాలి.. ఇసుకపై సీఎం ఆదేశం

**అమరావతి: సముద్ర తీర ప్రాంత అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రపంచ స్థాయి మారిటైమ్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 2029 నాటికి జీఎసడీపీలో 15 శాతం వృద్ధి సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని వెల్లడించారు.**

అమరావతి: సముద్ర తీర ప్రాంత అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రపంచ స్థాయి మారిటైమ్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 2029 నాటికి జీఎసడీపీలో 15 శాతం వృద్ధి సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని సమగ్ర ఆర్థికాభివృద్ధి చర్యలు చేపట్టాల్సి ఉందని, తీర ప్రాంతాల్లో పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. మారిటైమ్‌లో సుస్థిర అభివృద్ధి సాధనే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేయాలన్నారు.

2లో

## విజయవాడ అభివృద్ధిపై మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు



విజయవాడ: బుడమేరు వరదతో డ్యామేజి అయిన రోడ్లను తిరిగి నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

2లో

## 'అదానీ'పై దుమారం

జేపీసీతో విచారణకు ప్రతిపక్ష సభ్యుల డిమాండ్

పార్లమెంటు ఉభయసభల్లో ఆందోళనలు

ఎలాంటి కార్యకలాపాలు లేకుండానే వాయిదా

రేషన్ డీలర్లకు మార్జిన్ పెంచే యోచన లేదు

లోక్‌సభలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



2లో

## జార్ఖండ్ సీఎంగా నేడు సొరేన్ ప్రమాణం

రాంచీ: జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సొరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయిస్తారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖుల్లో, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో



2లో

# లగచర్లలోనూ లెంపలేసుకోండి

ఢిల్లీలో రైతుల పోరాటంతో ప్రధాని కూడా వెనకి తగ్గిన చరిత్రను చూశామని గుర్తుచేశారు. లగచర్లలో లడాయికి, దిలావర్‌పూర్‌లో ఇథనాల్ మంటలకు రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, మొండి వైఖరే కారణమని విమర్శించారు. సీఎం తీరుతో ఏ జిల్లాలో%ొ% ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుతుందోననే రైతులందరిలోనూ నెలకొన్నదని పేర్కొన్నారు. లగచర్ల రైతుల సమరానికి రేవంత్‌రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ప్రజాకవి కాళోజీ కవితలను ఉటంకిస్తూ కేటీఆర్ ఎక్స్‌వేదికగా ప్రభుత్వంపై వ్యం గ్యాస్త్రం సంధించారు. తెలంగాణాలో ఫించన్ల కోసం వృద్ధులు రోడ్డెకుతారని ఎవరనుకున్నరు? ఠంచన్‌గా అకౌంట్లో పడే పైసలు ఆగిపోతాయని ఎవరనుకున్న రు? మూసీ బ్యూటిఫికేషన్ కోసం లాక్షా యాభై వేల కోట్లు వెదజల్లి%ొ% కనికరం లే కుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని ఎవరనుకున్నరు? మందుబిల్లల కోసం కొడుకులు, కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమేలేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే మార్పు వస్తుందని ఎవరనుకున్నరు? అణువణువునా కరశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇకట్లే ఉంటాయని ఎవరనుకున్నరు? మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నరు? అంటూ విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ కరకు గుండె కరిగేదెన్నడు

%రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులకు కాంగ్రెస్ కరకు గుండె కరిగేదెన్నడు? రైతుల కష్టాలు తీరేదెన్నడు? అని కేటీఆర్ ప్రశ్నించారు. యాసంగి పోయి వానాకాలం, వానాకాలం పోయి యాసంగి వచ్చినా రైతుభరోసాపై సర్కార్‌కు స్పష్టత లేదని మండిపడ్డారు. గల్లా ఎగురేసిన రైతు నేల చూపులు చూస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. రెండు విడతలుగా 20వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టి, రూ.31 వేల కోట్ల రుణమాఫీ అని ప్రకటించి, 17 వేల కోట్లతో సరిపెట్టి సర్కారు చేతులు దులుపుకుందని విమర్శించారు. రైతుభరోసా కోసం రైతులు, కౌలు రైతులు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

# మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవిస్?

(మొదటి పేజీ తరువాయి)

'మహారాష్ట్ర కొత్త సీఎం ఎవరు?' అంశానికి నేటితో తెరపడనుంది. గతంలో ముఖ్యమంత్రిగా, ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా సేవలందిస్తున్న మహారాష్ట్ర బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించడం దాదాపు ఖాయమైంది. మహాయుతి కూటమిని శాసనసభ ఎన్నికల పర్వంలో విజయతీరాలకు చేర్చినందుకు మళ్లీ తననే సీఎంగా చేయాలని పట్టుబట్టిన శివసేన చీఫ్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కాస్తంత మెత్తబడ్డారు. దీంతో ఫడ్నవిస్ పట్టాభిషేకానికి అవరోధాలు దాదాపు తొలగిపోయాయి. నేడు ఢిల్లీలో బీజేపీ అగ్రనేత అమిత్ షాతో ఏక్‌నాథ్ షిండే భేటీ తర్వాత కేబినెట్ కూర్పుపై తుది నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కూటమి ధర్మాన్ని పాటిస్తూ మళ్లీ తనకే సీఎం పదవి ఇవ్వాలని పట్టుబట్టిన షిండే బుధవారం పట్టు సడలించారు. నూతన సీఎం ఎంపికపై ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేత అమిత్‌షాల నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని బుధవారం షిండే చేసిన వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చాయి. దీంతో ఫడ్నవిస్ సారథ్యంలో బీజేపీ సర్కార్ కొలువుతీరడం దాదాపు ఖాయమైంది. ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ చీఫ్ అజిత్‌పవార్‌లు ఉప ముఖ్యమంత్రి పదవులు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 30 లేదా డిసెంబర్ ఒకటో తేదీన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమం ఉండొచ్చని అజిత్ పవార్ బుధవారం చెప్పారు.

**2, 3 గంటలే నిద్రపోయా**

"మహాయుతికి ఘన విజయం అందించిన మహారాష్ట్ర ఓటర్లకు కృతజ్ఞతలు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం విస్తృతంగా తిరిగా. ఎన్నికల ప్రచారం వేళ రోజుకు కేవలం 2,3 గంటలే నిద్రపోయా. ప్రజల కోసం నేరుగా పనిచేయడంలో నేను ఇప్పటికీ కార్యకర్తనే. నా దృష్టిలో సీఎం అంటే కామన్‌మ్యాన్. నేనేమీ అసంతృప్తిలో లేను. మేం పోరాటం చేశాం. ఇక్కడ ఏడ్వాల్సిన అవసరం లేదు. పాపులర్ అవ్వాలని సీఎంగా చేయలేదు. ప్రజల సంక్షేమం కోసమే పదవిలో కొనసాగా" అని షిండే వ్యాఖ్యానించారు. బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని షిండే ప్రకటించడం ఆనందంగా ఉందని బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే చెప్పారు. "విపక్షాల పుకార్లను పటాపంచలు చేస్తూ షిండే చక్కటి నిర్ణయం తీసుకున్నారు. ఆయనను చూసి గర్వపడుతున్నా. సీఎంగా ఆయన అద్భుతంగా పాలించారు" అని బవాంకులే పొగిడారు. షిండే మహాయుతి ప్రభుత్వానికి కన్వీనర్‌గా ఉంటారని వార్తలొచ్చాయి. 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీలో తాజా ఎన్నికల్లో మహాయుతి కూటమి 230 సీట్లను కైవసం చేసుకుని ఘన విజయం సాధించడం తెల్సిందే. బీజేపీ 132, శివసేన(షిండే) 57, ఎన్సీపీ(అజిత్‌పవార్) 41 చోట్ల గెలిచాయి.


**మా వైపు స్పీడ్ బ్రేక్ లేదన్న షిండే**

ఘన విజయం తర్వాత ఐదు రోజులకు తొలిసారిగా బుధవారం థానేలోని స్వగృహంలో 60 ఏళ్ల షిండే మీడియా సమావేశంలో మాట్లాడారు. " కొత్త సీఎం విషయంలో మోదీ, అమిత్ షాల నిర్ణయంతో ఏకీభవిస్తా. ఈ ఎంపిక ప్రక్రియలో నేను అవరోధంగా ఉండబోను. బీజేపీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా నాకు, శివసేనకు సమ్మతమే అని నిన్ననే వాళ్లతో ఫోన్ సంభాషణల్లో స్పష్టం చేశా. రెండోదఫా అవకాశం దక్కదని తెల్సి నిరాశచెందానన్న వార్తల్లో నిజం లేదు. వాస్తవానికి సీఎంగా నా ప్రభుత్వానికి బీజేపీ మద్దతు పలికిందన్న విషయం మర్చి పోవద్దు.

# 'అదానీ'పై దుమారం

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: పార్లమెంటులో 'అదానీ' దుమారం ఆగడం లేదు. శీతాకాల సమావేశాల్లో రెండో రోజైన బుధవారం కూడా ఉభయసభల్లో ఎలాంటి కార్యకలాపాలూ జరగలేదు. ప్రతిపక్ష పార్టీల సభ్యుల ఆందోళనలతో లోక్‌సభ, రాజ్యసభ ఉదయం ఒకసారి వాయిదా పడ్డాయి. మళ్లీ సమావేశమైన తర్వాత కూడా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోవడంతో గురువారానికి వాయిదా వేశారు. లోక్‌సభ సమావేశమైన వెంటనే బుధవారం ఉదయం స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అయితే అదానీ సంస్థపై వచ్చిన ఆరోపణల మీద చర్చించాలనిబీ యూపీలోని సంభాల్‌లో జరిగిన హింసపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. దీంతో సభను వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ మళ్లీ సమావేశమైనా పరిస్థితిలో మార్పు లేదు.



దీంతో లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. ఇక రాజ్యసభలోనూ గందరగోళం నెలకొంది. సభలో కార్యకలాపాలన్నింటినీ నిలిపివేసి అదానీ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన 18 వాయిదా తీర్మానాలను చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. సభ్యులు నిరసనకు దిగడంతో సభను వాయిదా వేశారు. వాయిదా తీర్మానాల్లో సగం కాంగ్రెస్ సభ్యులే ఇవ్వడం గమనార్హం. అవి కూడా అదానీ అంశంపైనే ఇచ్చారు. మిగిలిన సగంలో కొన్ని యూపీ, మణిపూర్ హింసపై చర్చ జరగాలని, మరికొన్ని ఇతర కారణాలతో వేర్వేరు పార్టీల సభ్యులు ఇచ్చారు. సభలో గందరగోళం నెలకొనడంతో గురువారానికి వాయిదా వేశారు. కాగా, ప్రభుత్వ మొండి వైఖరితోనే ఉభయసభలు వాయిదా పడ్డాయని కాంగ్రెస్ ఆరోపించింది. అదానీ సంస్థపై వచ్చిన ఆరోపణల మీద చర్చించడానికి మోదీ సర్కారు ఇష్టపడడం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. మొదానీ స్కాంపై జేపీసీతో విచారణ జరిపించాల్సిందేనని, తాము ఈ డిమాండ్ చేస్తూనే ఉంటామని చెప్పారు.

**అదానీని అరెస్టు చేయాల్సిందే: రాహుల్**

అదానీని అరెస్టు చేయాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడారు. దేశంలో చిన్న చిన్న ఆరోపణలకే వందలాది మందిని అరెస్టు చేస్తున్నారని, అలాంటప్పుడు అదానీ ఎందుకు జైల్లో లేరని ప్రశ్నించారు. 'జైల్లో ఉండాల్సిన ఆయన్ను ప్రభుత్వం కాపాడుతోంది' అని రాహుల్ ఆరోపించారు. కాగా, అదానీపై వచ్చిన లంచం ఆరోపణల తీవ్రతను నీరుగార్చేందుకు 'మోదానీ ఎకోసిస్టమ్' ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాంరమేశ్ ఆరోపించారు. ఇటువంటి హాస్యాస్పద ప్రయత్నాలతో అమెరికా ఏజెన్సీలు చేస్తున్న ఆరోపణల తీవ్రతను తగ్గించలేరని స్పష్టం చేశారు.

# తీరం.. అభివృద్ధి హారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ఆలయ పర్యాటకానికి ప్రత్యేక కార్యాచరణ అమలుతోపాటు వాటర్‌వేసకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని వెల్లడించారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం 2024-29 మారిటైమ్ పాలసీపై సీఎం సమీక్షించారు. ఈ పాలసీని వచ్చే నెల 4న కేబినెట్ సమావేశంలో ఆమోదించనున్నారు.

**సరుకు రవాణాలో 16 శాతం వాటా**

'రాష్ట్రంలోని పోర్టుల కార్గో హ్యాండ్లింగ్(సరుకు రవాణా)లో 16శాతం వాటా నమోదయింది. జీఎసడీపీలో 2024-25లో రూ. 15.89 లక్షల కోట్ల వాటా ఉంటుంది. చేపలు, రొయ్యల ఎగుమతుల్లో 2023-24లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాం. వైజాగ్-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్లు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు సముద్ర ఆధారిత వాణిజ్యంలో మెరుగైన అవకాశాలున్నాయి. 2029 నాటికి రాష్ట్రాన్ని సముద్ర రంగంలో అత్యున్నత స్థానంలో నిలిపేలా కార్యాచరణ రూపొందించి మారిటైమ్ రంగంలోకి వీలైనంత పెట్టుబడులు ఆకర్షించేలా పాలసీని అమలు చేయాలి. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047లో భాగంగా 2029 నాటికి 15 శాతం స్థూల రాష్ట్ర ఉత్పత్తితో.. అత్యున్నత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యాలు నిర్దేశించుకుని ఆమేరకు ఫలితాలు సాధించాలి.రాష్ట్రంలో నౌకాశ్రయాల ద్వారా సరుకు రవాణాను విస్తరించేందుకు అపార అవకాశాలున్నాయి. పోర్టుల టెర్మినల్ అభివృద్ధి, పోర్టు సమీప ప్రాంతాల అభివృద్ధి, మారిటైమ్ అనుబంధ వాణిజ్యం అభివృద్ధి, షిప్‌యార్డ్ క్లస్టర్ అభివృద్ధి లక్ష్యంగా.. ఓడరేవుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పోర్ట్ హబ్ ఎకానమీపై దృష్టి పెట్టాలి. పరిశ్రమలకు అనువైన.. అవసరమైన పోర్టుల అభివృద్ధిపై పార్యాంశాలను రూపొందించాలి.సముద్రయాన రవాణాకు సంబంధించి పరిశోధన, శిక్షణ, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి. విశాఖపట్నంలోని మేజర్ ఓడరేవుతో పాటు, గంగవరం, కాకినాడ యాంకరేజ్, కాకినాడ డీప్‌వాటర్, రవ్వ, కృష్ణపట్నం.. ఓడరేవుల వినియోగంపైనా పూర్తి దృష్టి సారించాలి. మూలపేట, కాకినాడ గేట్‌వే, మచిలీపట్నం, రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ ఓడరేవులను త్వరగా పూర్తి చేయాలి. ఏపీ మారిటైమ్ బోర్డు, ఏపీఐఐసీ సమన్వయంతో మారిటైమ్ అభివృద్ధికి పని చేయాలి' అని సీఎం ఆదేశించారు.

# బీఆర్ఎస్ నేతల చేతుల్లోఅసైన్డ్

(మొదటి పేజీ తరువాయి)

చిట్‌చాట్ నిర్వహించారు. (కులాల లెక్కలు కొందరికి ఇష్టం లేదు రాష్ట్రంలో ఏ కులం జనాభా ఎంత ఉందన్న లెక్కలు తీయటం కొందరికి ఇష్టంలేదని, అందుకే ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక సర్వేకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. మేం కులాలను కొత్తగా సృష్టించడం లేదు. అవి శతాబ్దాలుగా ఉన్నాయి. రాష్ట్రంలో ఏయే కులం జనాభా ఎంత ఉన్నది? రాజ్యాంగం ప్రకారం అందరూ సమానంగా ఎదిగారా? అనేది సర్వే ద్వారా తెలుసుకోవాలనుకుంటున్నాం. ఇంతకాలం రాష్ట్రాన్ని దోపిడీ చేసిన బ్యాచ్ మళ్లీ దోపిడీ చేయాలని చూస్తోంది. అందరి లెక్కలు బయటకు వస్తే వాళ్లకు ఇబ్బంది'అని విమర్శించారు.

**హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. 'మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించి, వారి పక్షాన ప్రభుత్వం ప్రతినెలా రూ.400 కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తోంది. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లకు త్వరలోనే భూమి పూజ చేయబోతున్నాం. 15 రోజుల్లోనే రైతు రుణమాఫీ కింద రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశాం. రేషన్‌కార్డు ఉన్న అన్ని రైతుకుటుంబాలకు రూ.2 లక్షలలోపు రుణమాఫీ చేశాం. త్వరలోనే అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం. రైతు భరోసా తప్పకుండా ఇస్తాం. హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాం'అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత కేటీ రామారావు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని భట్టి మండిపడ్డారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కనీస సంస్కారం లేకుండా జిల్లా కలెక్టర్‌ను సన్యాసి అంటారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీలో ఇమడలేకనే పార్టీ మారుతున్నారని పేర్కొన్నారు.

**పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్..**

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని భట్టి విక్రమార్క తెలిపారు. అదే సమయంలో బీజేపీ పతనం మొదలైందని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, జార?ండ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ మంత్రిని కాంగ్రెస్ అభ్యర్థి ఓడించారని చెప్పారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి అనేక కారణాలున్నాయని పేర్కొన్నారు. చిట్‌చాట్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పాల్గొన్నారు.

# జార్ఖండ్ సీఎంగా నేడు సొరేన్ ప్రమాణం

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎన్సీపీ-ఎస్పీ చీఫ్ శరద్ పవార్, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు ఉన్నారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. ఈ ఎన్నికల్లో జేఎంఎం కూటమికి రాష్ట్రంలోని81నియోజక`వర్గాల్లో 56 స్థానాలు, ఎన్డీయే కూటమికి 24 స్థానాలు లభించిన సంగతి తెలిసిందే.

# గవర్నర్‌ను కలిసిన షర్మిల..

ఈ అవినీతిని బయట పెట్టాయని అన్నారు. దేశం పరువును అదానీ, ఏపీ పరువును జగన్ తీసేలా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. రాజభవన్‌లో ఇవాళ(బుధవారం) గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి షర్మిల వినతిపత్రం అందజేశారు. అదానీ, జగన్‌ల మధ్య జరిగిన విద్యుత్ ఒప్పందాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. రూ. 1750 కోట్లు జగన్ లంచాలు తీసుకున్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థల నిర్ధారణ చేసిన విషయాలను వివరించారు.అవినీతితో చేసిన విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసి, వారిపై చర్యలు తీసుకోవాలని షర్మిల కోరారు."ఆధారాలు, సాక్ష్యాలతో అక్కడ ఛార్జిషీట్‌కు సిద్ధం అయ్యారు. ఈ అవినీతిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించక పోవడం విచారకరం. అదానీ పేరే ప్రస్తావించే సాహసం సీఎం చంద్రబాబు చేయడం లేదు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో జతకట్టి కూటమిలో ఉన్న చంద్రబాబు ఇక చర్యలు ఏమి తీసుకుంటారు. ఈ ఒప్పందాల వల్ల ప్రజలపై వేల కోట్ల భారం పడుతుంది. ఏ రాష్ట్రంలో లేని రేట్లు ఇచ్చేందుకు జగన్ ఒప్పందం చేసుకున్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి కూడా అక్రమాలు జరిగాయని చెబుతున్నారు. చంద్రబాబు కూడా గతంలో అనేక ఉద్యమాలు చేశారు. మరి ఇప్పుడు ఈ ఒప్పందాలపై ఎందుకు యాక్షన్ తీసుకోరు. జగన్ అవినీతి గురించి మాట్లాడే చంద్రబాబు కనీసం అదానీ పేరు ఎందుకు ఎత్తడం లేదు. ఏపీలో జరిగిన ఒప్పందంపై చంద్రబాబు స్పందించాలి, చర్యలు తీసుకోవాలి. పార్లమెంటులోఅదానీ అవినీతిపై కాంగ్రెస్ పోరాటం చేస్తుంది" అని షర్మిల స్పష్టం చేశారు.

**విచారణ చేయాలి**

"జగన్ మన ఆంధ్రప్రదేశ్‌ను అదానీ ప్రదేశ్‌గా మార్చారు. రూ.9 వేల కోట్ల విలువ చేసే గంగవరం ప్రాజెక్టును రూ. 600 కోట్లకు కట్టపెట్టారు. మరి ఈ ప్రాజెక్టులో జగన్ ఎంత లంచాలు తీసుకున్నారు. వీటి మీద విచారణ చేసి చర్యలు తీసుకునే బాధ్యత చంద్రబాబుపై లేదా. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దీనిపై విచారణ చేయాలి. కాంగ్రెస్ డిమాండ్ ప్రకారం జేపీసీ వేసి విచారణ చేయాలి. పార్లమెంటులో కాంగ్రెస్‌కు టీడీపీ ఎంపీలు మద్దతు ఇవ్వాలి. అమెరికా దర్యాప్తు సంస్థలు ఆధారాలతో కేసు నమోదు చేశారు. పక్క రాష్ట్రంలో 1.90 ఉంటే.. మన రాష్ట్రం లో2.90 ఎందుకు. జగన్ ఈవిషయంపై ఎందుకు మాట్లాడరు. ఎవరినో పంపి ప్రకటన ఇస్తే తప్పు ఒప్పు అవుతుందా. జగన్ తన బిడ్డల మీద ప్రమాణం చేసి అవినీతి చేయలేదని చెప్పాలి కదా. ఆయన సేఫ్ జోన్ చూసుకుని కేసు నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు.

# విజయవాడ అభివృద్ధిపై మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఆర్డీఏ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, ఇతర అధికారులు హాజరయ్యారు. వీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు,పెండింగ్ పనుల పూర్తి,టౌన్ ప్లానింగ్ అంశాలపై చర్చించారు. నగర పాలక సంస్థలోని అన్ని విభాగాల పనితీరుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. నగర అభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు.. వీఎంసీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు,విభాగాల వారీగా పనితీరుపై చర్చించారు. విజయవాడ అభివృద్ధికి సంబంధించి అధికారులకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు. నగరంలో పూర్తి స్థాయిలో తాగునీటి సరఫరా జరిగేలా ట్యాంకుల నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... విజయవాడలో కొన్ని చోట్ల తాగునీరు అరగంట మాత్రమే ఇస్తున్నారని.. తన దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకువచ్చారని తెలిపారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమృత్ ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయని చెప్పారు. పనులు పూర్తయి ఉంటే విజయవాడలో తాగునీరు, డ్రైనేజి సమస్యలు పరిష్కారం అయ్యేవని అన్నారు. డ్రెయిన్స్‌లో ఉన్న పూడికను త్వరితగతిన తొలగించాలని ఆదేశాలిచ్చారు. నగరంలో కొంతమందికి ఇళ్లపట్టాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. విజయవాడలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు తయారుచేయాలని ఆదేశించారు. అవసరమైన నిధుల కోసం సీఎం చంద్రబాబుతో మాట్లాడి విజయవాడను అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు

**ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.**

**ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్ /కొత్తగూడ నవంబర్,27 (డైలీ రిపోర్ట్):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం కొత్తగూడ మండలం పోగుల్లపల్లి, ఓటాయి, రేన్యాతండ, సాయిరెడ్డిపల్లి, గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కొత్తగూడ మండలంలోని సాదిరెడ్డీ పల్లి, గంగారం మండల ఆశ్రమ పాఠశాల, కస్తూరిభా గాందీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు. అయన వెంట మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల కు ప్రత్యేక న్యాయ అవగాహనా సదస్సు






సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 27(డైలీ రిపోర్ట్): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బుధవారం నాడు న్యాయ సేవా సదన్ సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ల లకు ప్రత్యేక న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. వారి పట్ల ఉన్న హక్కులను వివరించారు లింగమార్పిడి వ్యక్తిని పుట్టినప్పుడు కేటాయించిన లింగంతో సరిపోలని వ్యక్తిగా నిర్వచిస్తుంది. ఇందులో ట్రాన్స్-మెన్ మరియు ట్రాన్స్-ఉమెన్, ఇంటర్‌సెక్స్ వైవిధ్యాలు ఉన్న వ్యక్తులు, లింగ-క్వీయర్‌లు మరియు కిన్నార్ మరియు హిజ్రా వంటి సామాజిక-సాంస్కృతిక గుర్తింపులు ఉన్న వ్యక్తులు ఉన్నారు. ఇంటర్‌సెక్స్ వైవిధ్యాలు అంటే పుట్టినప్పుడు అతని లేదా ఆమె ప్రాథమిక లైంగిక లక్షణాలు, బాహ్య జననేంద్రియాలు, క్రోమోజోమ్‌లు లేదా మగ లేదా స్త్రీ శరీరం యొక్క సాధారణ ప్రమాణం నుండి హార్మోన్లలో వైవిధ్యాన్ని చూపించే వ్యక్తి అని అర్థం. వివక్షకు గురి కాకుండా ఇలాంటి వాటి మీద అవగహన కలిగి ఉండాలి అన్నారు %ఱ%) విద్యబీ (%ఱఱ%) ఉపాధిబీ (%ఱఱఱ%) ఆరోగ్య సంరక్షణబీ (%ఱఙ%) ప్రజలకు అందుబాటులో ఉన్న వస్తువులు, సౌకర్యాలు, అవకాశాలను యాక్సెస్ చేయడం లేదా అనుభవించడంబీ (%ఙ%) ఉద్యమం హక్కుబీ (%ఙఱ%) నివాసం, అద్దెకు లేదా ఆస్తిని ఆక్రమించే హక్కుబీ (%ఙఱఱ%) ప్రభుత్వ లేదా ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించే అవకాశంబీ మరియు (%ఙఱఱఱ%) లింగమార్పిడి వ్యక్తి సంరక్షణ. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, పోలీస్ శాఖ అధికారులు, సంక్షేమ శాఖాధికారి, పారా లీగల్ వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి: పట్టణ, మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: సీఐ శ్రీనివాస్ గౌడ్

**శంకర్పల్లి నవంబర్ 27:(డైలీ రిపోర్ట్):** పట్టణ, మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సీఐ మాట్లాడుతూ వీధుల్లో లేడీస్ సూట్లు, వెచ్చటి దుప్పట్లు, బెడ్ షీట్లు అమ్ముతున్న ముఠా వచ్చిందన్నారు. ఈ ముఠా సభ్యులు కర్ణాటకలోని బీదర్, గుల్బర్గాలోని గ్యాంగ్ స్టర్లు అని, బట్టలు అమ్మేవారిగా నటిస్తూ, చౌకైన వస్తువులను విక్రయించే పేరుతో స్థానికంగా కాలనీలో గృహాలు షాపులు మొదలైన వాటిలో రెక్కి నిర్వహిస్తారని పేర్కొన్నారు.








# మా స్థలాలకు రక్షణ కల్పించండి

**నష్టపోయిన బాధితులు**

**చేసిన నష్టానికి నష్టపరిహారం చెల్లించేది ఎవ్వరు**

**రాయికోడ్ నవంబర్,27 డైలీ రిపోర్ట్:** కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలకే రక్షణ కరువైపోయే రాయికొడ్ మండలములో చిమ్నాపూర్ చౌరస్తా వద్ద జరిగిన ఘటన అన్యాయంగా కూల్చిన దళితుల షేడ్లు తెర వెనకాల బాడ నాయకుల హస్తం 285 సర్వే నెంబర్లలో పెద తరగతికి చెందిన వారి రేకుల షెడ్లె కనిపించాయ. అదే సర్వే నెంబర్లలో అధికారులకు బడ బాబుల భూమి కనిపించలేదా కారణం అడుగుతే ప్రభుత్వ ఐటిఐ కాలేజీ కోసం అనే సమాధానం కాలేజీ కోసం అవుతే బడాబాబుల స్థలం కనిపించలేదా దీనికంతటికీ అసలు నిర్వాహకులు ఎవరు. తహసీల్దార్ ను అడుగుతే నాకే తెలియదంటు సమాధానం తహసీల్దార్ అనుమతి లేనిదే దగ్గరుండి కూల్చేపించిన గిరదవారి ఘటన స్థలం నుండి పరారైన గిరాదవారి

## శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్






**శంకరపల్లి నవంబర్ 27:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. డీసీపీకి నార్సింగి ఏసీపీ రమణ గౌడ్, సీఐ శ్రీనివాస్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. డిసిపి స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డు లను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలు సుకున్నారు. డిసిపి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ, పోలీసులు పాల్గొన్నారు.

## టిటిడి మాజీ సభ్యుడిని కలిసిన మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ స్వామి

**శంకర్‌పల్లి నవంబర్ 27:(డైలీ రిపోర్ట్):** యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టిటిడి మాజీ సభ్యుడు కే శివకుమార్ ని బుధవారం మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో కే శివకుమార్ అందించబోయే స్వామికి స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేసే లడ్డూల, నిత్యం అందించే కైంకర్యం ప్రజెంటేషన్ ను ఆయన దయాకర్ స్వామి చేతుల మీదుగా అందుకని తిరుమల బయలుదేరుతున్నారు. శివుని ఆశీస్సులతో కే శివ కుమార్ సంకల్పం నెరవేరుతుందని దయాకర్ స్వామి తెలిపారు.



# ఆడపిల్లల లోటు - సమాజానికి చేటు

## జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్



**మహబూబాబాద్, నవంబర్ 27(డైలీ రిపోర్ట్ ):** సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమే అని స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు. శ్రీ చైతన్య పారా మెడికల్ వొకేషనల్ కాలేజీ మహబూబాబాద్ నందు పి.సి.పి.యన్.డి.టి చట్టం పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ ఈనాడు అన్ని రంగాలలో స్త్రీలు, పురుషులతో పోటీ పడుతున్నారని అయినా మన సమాజంలో ఆడ శిశువులపట్ల అనాదరణ ఇంకా తగ్గలేదని పుట్టబోయేది ఆడ శిశువని తెలియగానే కొన్ని సందర్భాలలో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సహజంగానే స్త్రీలకి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ. చాలా దేశాలలో బాలికలు – స్త్రీల సంఖ్య బాలురు –పురుషుల సంఖ్య కన్నా ఎక్కువగా ఉందని. మన దేశంలో ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రమే స్త్రీల సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉందని. అక్కడ దాదాపు సంపూర్ణ అక్షరాస్యత, సమాజంలో స్త్రీకి గౌరవముండటం కారణం కావచ్చును మన దేశంలోని యితర రాష్ట్రాలలో మాత్రము స్త్రీల సంఖ్య పురుషుల సంఖ్య కంటే తక్కువ అన్నారు. దీనికి తోడు స్త్రీ భ్రూణ హత్యలు అంటే పుట్టబోయేది ఆడ శిశువని తెలుసుకొని గర్భస్రావం చేయించుకోవటం ద్వారా హత్య చేయటము చాలా విచారించవలసిన విషయం అని ఆధునిక వైద్య శాస్త్రంలో సాధించిన ప్రగతి వలన గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు అనేక ఆధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు, ప్రక్రియలు, పరీక్షలు చౌకగా అందుబాటులో ఉన్నాయని ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. కానీ కొన్ని సాంఘిక కట్టుబాట్లు, దురాచారాలవల్ల ఆడపిల్లకి జన్మనిచ్చేందుకు వెనుకాడే తల్లిదండ్రులు, సంబంధీకులు, వారి బలహీనతలని స్వలాభానికి వాడుకొనే స్వార్ధపర సంస్థలు, వ్యక్తులు ఈ సౌకర్యాలని దుర్వినియోగ పరుస్తున్నాయి. దీనిని అరికట్టాలనే సదుద్దేశంతో భారత ప్రభుత్వం వారు ఒక చట్టాన్ని అమలులోనికి తెచ్చినారన్నారు. గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేద) చట్టం, 1994 అంటే (Pre-Conceptition and Pre-Natal Diagnostic Technique (Prohibition of Sex Selection) Act, 1994 రూపొందించారని తెల్పుతూ ఈ చట్టం ప్రకారం ఎవరైనా ఉద్దేశ పూర్వకముగా అతిక్రమించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు. చైతన్య పారా మెడికల్ కళాశాల చైర్మన్ మొజెస్ మాట్లాడుతూ తమ కళాశాల లో చదువుతున్న పారా మెడికల్ విద్యార్థులు రాబోయే కాలంలో వారి వారి పని ప్రదేశము లో చట్టము అతిక్రమించినట్లు గుర్తిస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు వెంకటేశ్వర్ రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుమల దాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామక్రిష్ణ, పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.





### గుత్తి ఆనంద్ ఇంట అయ్యప్ప స్వాముల బిక్ష లో

# పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్పల్లి :నవంబర్ 27:(డైలీ రిపోర్ట్):** శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామానికి చెందిన గుత్తి ఆనంద్, బుధవారం తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు,తదుపరి యాదయ్య ను గుత్తి ఆనంద్ శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తులంతా అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, కాలే యాదయ్య మాట్లాడుతూ, హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కొండకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామలక్ష్మణ్, గ్రామ మాజీ సర్పంచ్ కాశీనాథ్ గౌడ్, గుత్తి పాంద్రయ్య,గుత్తి వెంకన్న ,గుత్తి ఆనంద్ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సంగారెడ్డి ఆర్ డి ఓ



**కంది ,నవంబర్ 27, (డైలీ రిపోర్ట్ ) :** సంగారెడ్డి జిల్లా కంది మండలం లో కంది లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మధ్యహన్నా భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు చదువు విషయం లో కానీ భోజనం విషయంలో ఏవైన లోపాలు ఉంటే చెప్పండి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా కంది మండలం కు సంబంధించిన కుల గణన డేటా ఎంట్రీ పరిశీలించారు. తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చెయాలి అని ఆపరేటర్లకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమం లో కంది తహసీల్దార్ విజయలక్ష్మి , కంది మండల ఎంపిడి శ్రీనివాస్ , ఎంపిఓ మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట లక్ష్మి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ , కంది మండల తహసీల్దార్ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# రాలకత్వ గ్రామ దళితుల భూములను కంకర క్వారీ క్రషర్స్ అక్రమ కబ్జా నుండి కాపాడండి

రాలేకత్వ గ్రామ దళిత రైతులు

రాళ్లకత్వ గ్రామ దళితులు జిన్నారం మండల తహసిల్దార్ కు మెమొరండం సమర్పణ

రాలకత్వ గ్రామ దళితులకు అన్యాయం జరుగుతే ఊరుకునేది లేదు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన

దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు

కొనింటి మహేష్ పటాన్ చెరువు తాలూకా కన్వీనర్ ఎస్సీ ఆర్ పి ఎస్ నాయకులు

రాలకత్వ గ్రామ ప్రజలు రైతులు






సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారులో సర్వేనెంబర్ 286 అసైన్ భూముల్లో కొంతమంది కంకర క్వారీ క్రషర్ లకు అక్రమంగా అనుమతులు పొంది పనులు కొనసాగిస్తున్నందున గతంలో ఉన్న కంకర క్వారీ క్రషర్ వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు చెరువుకుంటలు పాడిపంటలు పెంపుడు జంతువులు పశువులు అన్నిటి పైన తీవ్రత నష్టం జరుగుతున్నందున సమస్య పరిష్కారానికి మండల స్థాయి అధికారులు తహసిల్దార్, జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది మా సమస్యల మేం పడుతున్న బాధలను మాకు జరుగుతున్న అపాయాలను అన్నిటిని పరిశీలించి, మాకు న్యాయం చేయమని కోరడంతో ఉన్నత న్యాయస్థానం లావణ్య ప్రసాద్ రాజు సంబంధించిన వారి పైన ప్రభుత్వం తరపున సమంత శాఖ ద్వారా ,సాటిస్కో ఆర్డర్ రావడం జరిగింది అయితే మరి కొంత మంది మహి కన్స్ట్రక్షన్ పేరుతో ప్రభుత్వ సంబంధిత శాఖల నుండి ఎటువంటి ఎన్ఓసిలు తీసుకోకుండా అక్రమంగా పనులు కొనసాగిస్తూ ముఖ్యంగా దళితులను భయపెడుతూ గతంలో వారికి కేటాయించిన దళిత భూముల్లో అక్రమంగా మట్టిని తోడేస్తూ క్రషర్ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నందున ఈరోజు జిన్నారం మండలంలో తాసిల్దారుని కలిసి దళితుల సమస్యలను వివరించడం జరిగింది మరియు రక్షక బటన్ నిలయం ఎస్సై, సి.ఐ కి దళిత రైతులు, గ్రామ రైతులు గ్రామ ప్రజలు, దళిత సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది దళితుల భూములు అక్రమంగా వచ్చి గుంతలు గొయ్యలు తోడుతూ దళితులను భయభ్రాంతులను చేస్తున్నటువంటి మహి కన్స్ట్రక్షన్ యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మా దళితుల భూములను కాపాడాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల దళిత సంఘాలను ఏకం చేసి దళిత ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వం దృష్టి తీసుకుపోతామని డిమాండ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి దళిత రైతులకు, రాలకత్వ గ్రామ రైతులకు గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని వివరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది, కార్యక్రమంలో దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మహేష్ ఎస్సీ.ఆర్.పి.ఎస్. పటాన్ చెరువు తాలూకా కన్వీనర్. నాయకులు రాళ్లకత్వ గ్రామ దళితులు గ్రామ ప్రజలు, రాళ్లకత్వ యువజన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 30వ తేదీ నుంచి బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం

**డైలీ రిపోర్ట్,తెలంగాణ ప్రతినిధి నవంబర్27:** ఈ నెల 30వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను సందర్శించనున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ. కమిటీ నివేదికను పార్టీకి సమర్పిస్తుంది.. అనంతరం ఈ నివేదిక అంశాలను శాసనసభలో లేవనెత్తనున్న బీఆర్ఎస్.




Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707